15లోగా దరఖాస్తు చేసుకోవాలి

చిగురుమామిడి, ఏప్రిల్ 12: 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు కొత్తగా ఓటరు నమోదు చేసుకునేందుకు ఈనెల 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఇప్ప నరేందర్ తెలిపారు. 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకున్న వారి పేరు మాత్రమే ఓటర్ లిస్టులో నమోదు చేస్తామని పేర్కొన్నారు. అర్హులైన యువతీయువకులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పట్టణ ప్రధాన కార్యదర్శిగా రాజు

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 12: బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా తూర్పాటి రాజును అధ్యక్షుడు గంగిశెట్టి రాజు నియమించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పుప్పాల రఘు, వొడ్నాల విజయ్, పోతుల సంజీవ్, యాల్ల సంజీవరెడ్డి, తిప్పబత్తిని రాజు, బోరగాల సారయ్య, గంట సంపత్, వొడ్నాల చంద్రిక, భాస్కర్‌యాదవ్, రాజేష్ ఖన్నా, చత్రర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

★Wanted interior site supervisor with 2-3 years experience to work at Raja Theatre, Karimnagar Contact no. 8121021251, hr.corp@asiancinemas.in
NT-mb swamy

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

CHANGE OF NAME

★I, PUJA BHANWARLAL RINWA, R/o. 1-5-287, Kaman road, Karimnagar, TS, Have changed my name as PUJA NIKUNJ VYAS, W/o. NIKUNJ VYAS
NT-311984

★I, PRIYA RAMAVTAR JOSHI, R/o. 1-5-287, Kamanroad, Karimnagar, TS, Have changed my name as PRIYA VYAS, W/o. ABHISHEK VYAS
NT-311984

★Maggidi Madhukar S/o. Maggidi Eshwara Chary, H.No. 1-1-53/27, Chilukawada Town & Mandal, Jagitiyal Dist, my Name was changed as **Maggidi Likhith S/o Maggidi Eshwara Chary.**
NTK-311160

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వినోద్‌కుమార్‌కు విజయ తిలకం దిద్దుతున్న మహిళ, పక్కన హరీశ్‌రావు, గంగుల, తదితరులు

నగరంలో ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

బీఆర్ఎస్ ప్రచారానికి విశేష స్పందన

కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా శుక్రవారం రాత్రి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రచారం నిర్వహించారు. మంకమ్మతోట నుంచి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రాంనగర్ చౌరస్తా వరకు ప్రచార ర్యాలీ తీశారు. రాంనగర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. కాగా, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆసక్తిగా విన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

-కార్పొరేషన్, ఏప్రిల్ 12

మంకమ్మతోట నుంచి ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

జై కేసీఆర్ నినాదాలు చేస్తున్న కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు

అభివృద్ధికి చిరునామా వినోద్‌కుమార్

కాచిరెడ్డిపల్లిలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న డాక్టర్ మాధవి

గంగాధర, ఏప్రిల్ 12: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి బోయినపల్లి వినోద్‌కుమార్ చిరునామాగా నిలుస్తారని ఆయన సతీమణి డాక్టర్ మాధవి పేర్కొన్నారు. మండలంలోని కురిక్యాల, నాగిరెడ్డిపూర్, కాచిరెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆమె వినోద్‌కుమార్ తరఫున ఉపాధి హామీ కూలీలతో ముఖాముఖి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ, ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో తన గళాన్ని వినిపిస్తారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో కేసీఆర్ వెంట నడిచిన గొప్ప నాయకుడు వినోద్‌కుమార్ అని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సమస్యలపై వినోద్‌కుమార్‌కు సంపూర్ణ అవగాహన ఉందన్నారు. కుల మతాలను అడ్డు పెట్టుకుని ఓట్ల రాజకీయం చేయడం వినోద్‌కుమార్‌కు రాదని, అభివృద్ధి చేయడం మాత్రమే వచ్చన్నారు. కరీంనగర్‌ను రూ. వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశారని, 3 లక్షల జనాభా లేకున్నా స్మార్ట్ సిటీ తీసుకువచ్చారని, కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్‌ను మంజూరు చేయించారని, కేంద్రంతో కొట్లాడి జాతీయ రహదారులను తీసుకువచ్చారని గుర్తు చేశారు. కొండగట్టులో కొత్త కోనేరు, కల్యాణకట్ట, వేములవాడలో గుడి చెరువులో విశాలమైన పార్కింగ్, మానేరు రివర్ ఫ్రంట్, తీగల వంతెన వంటి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో వినోద్‌కుమార్‌ను ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మాజీ ఎంపీపీ సత్తినేని భాగ్యలత, నాయకులు పంజాల ఆంజనేయులు, జోగు లక్ష్మీరాజం, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణచౌక్, ఏప్రిల్ 12: ఆర్టీసీ లాజిస్టిక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. లాజిస్టిక్ రీజియన్ ఏటీఎం సదాశివ్, సిబ్బంది శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిశారు. భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలను ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా భక్తులకు అందజేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లాభాపేక్ష లేకుండా భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ అందిస్తున్న సేవలను అభినందించారు. అనంతరం రూ. 150 చెల్లించి తలంబ్రాలను బుకింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అవినాశ్, జగన్ పాల్గొన్నారు.

కలెక్టర్ పమేలా సత్పతికి రసీదు ఇస్తున్న ఆర్టీసీ ఏటీఎం సదాశివ్

అభివృద్ధిపై 'బండి' చర్చకు రావాలి

తెలంగాణచౌక్, ఏప్రిల్ 12: ఎంపీ బండి సంజయ్‌కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు అంజన్‌కుమార్ డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్ భవనంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ప్రజలు రూ. 48 వేల కోట్లు పన్నుల రూపంలో చెల్లిస్తే, కేంద్ర నిధులతో ఎంపీగా బండి సంజయ్ చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు రాజిరెడ్డి, సిరాజ్, కనకారెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలి

మాట్లాడుతున్న సీపీ అభిషేక్ మొహంతి

- ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి
- పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి

రాంనగర్, ఏప్రిల్ 12: కమిషనరేట్‌లోని ఫిర్యాదుల కేంద్రం ద్వారా వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ అధికారులను సీపీ అభిషేక్ మొహంతి ఆదేశించారు. నగరంలోని కమిషనరేట్ కేంద్రంలో శుక్రవారం ఆయన పోలీస్ అధికారులతో పార్లమెంట్ ఎన్నికల విధులు, నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీస్ అధికారులందరికీ పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. చెక్ పోస్టుల్లో సిబ్బంది పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేసేలా చూడాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే సంఘ విద్రోహ శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే బైండోవర్ అయి గడువు ముగిసిన వారిని తిరిగి బైండోవర్ చేయాలని సూచించారు. సీసీసీ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టిసారించి క్వాలిటీ డిస్పోస్ చేయాలన్నారు. కమిషనరేట్ కంప్లెంట్ సెల్ ద్వారా పోలీస్ స్టేషన్లకు పంపించే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, కమిషనరేట్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, అందుకు గల కారణాలను తెలుసుకున్నారు. త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలని, అధికారులందరికీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీలు శ్రీనివాస్, నరేందర్, వెంకటరమణ, శ్రీనివాస్‌జీ, మాధవి, విజయ్‌కుమార్, వేణుగోపాల్, కాశయ్య, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రానైట్ పరిశ్రమల అభివృద్ధికి కృషి

మాట్లాడుతున్న గ్రానైట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శంకర్

- ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి 18 శాతం జీఎస్టీ తగ్గించినం
- మూడు నెలల్లో అసోసియేషన్ ఎన్నికలు
- గ్రానైట్ పరిశ్రమల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శంకర్

కొత్తపల్లి, ఏప్రిల్ 12 : జిల్లాలో గ్రానైట్ పరిశ్రమల అభివృద్ధికి పదేళ్లుగా తనవంతు కృషి చేసానని గ్రానైట్ పరిశ్రమల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శంకర్ స్పష్టం చేశారు. కొత్తపల్లి మండలం ఎలగందులలోని సంఘ భవనంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రగతి నివేదికను వెల్లడించారు. 2014లో తాను అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు 82 గ్రానైట్ పరిశ్రమలతో శ్వేత కాంప్లెక్స్‌లోని అద్దె భవనంలో అసోసియేషన్ కార్యకలాపాలు ప్రారంభించామని, 2014 నుంచి 2019 వరకు 425 ఫ్యాక్టరీలకు పెరిగాయన్నారు. పెరిగిన ఫ్యాక్టరీలతో నిధులు సమీకరించి ఎకరం 20 గుంటల స్థలం కొనుగోలు చేసి 26,000 చదరపు అడుగుల్లో జీ+1 అధునాతన భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. గ్రానైట్ మడ్ వ్యర్థాలు వేయడానికి సుమారు 80 ఎకరాల స్థలం సేకరించామని, భారతదేశంలోనే ఏ గ్రానైట్ అసోసియేషన్ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా గ్రానైట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు, కరెన్సీ డీ మానిటైజేషన్, 28 శాతం జీఎస్టీ సమస్య, కరోనా మహమ్మారి, రష్యా యుద్ధం, నిర్మాణ పరిశ్రమల్లో మాంద్యం వంటి సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పరిష్కరించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి జీఎస్టీ 18 శాతం తగ్గించినట్లు తెలిపారు. మైనింగ్ స్లాబ్ సిస్టంపై ఉన్న 40 శాతం రాయితీని జనవరి 2024 వరకు కొనసాగించడానికి కృషి చేశామన్నారు. అసోసియేషన్‌కు సంబంధించిన ఫండ్ వివరాలను పారదర్శకంగా సభ్యులందరికీ అందజేసినట్లు చెప్పారు. ఎన్నికల అధికారిని నియమించి మూడు నెలల్లో బైలాస్ ప్రకారం జిల్లా గ్రానైట్ పరిశ్రమల అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని తెలిపారు. కొంతమంది చేసిన నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగుల ప్రదీప్, కోశాధికారి జిల్లా అశోక్, ఉపాధ్యక్షుడు చిట్టుమల్ల కిరణ్, సంయుక్త కార్యదర్శులు కడారి శ్రీనివాస్, వేణుగోపాల్, కాల్వ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన గ్రానైట్ పరిశ్రమల యజమానులు, కార్యవర్గ సభ్యులు

హెచ్ఎం సంతకాల ఫోర్జరీ

- ఇద్దరిపై కేసు

తిమ్మాపూర్, ఏప్రిల్ 12: ప్రధానోపాధ్యాయుడి సంతకాలు ఫోర్జరీ చేసి ఆర్థిక నేరానికి పాల్పడిన విద్యాశాఖ జూనియర్ అసిస్టెంట్, ఆమె భర్తపై ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్ఐ చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎల్ఎండీ జడ్పీ హైస్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రాజభాను చంద్రప్రకాశ్ పరిధిలో కొన్ని ప్రాథమిక పాఠశాలలు ఉండగా, ఉపాధ్యాయులకు సంబంధించిన వేతనాల చెల్లింపు, రికవరీలు ఆయన పేరిట ట్రెజరీ నుంచి జరుగుతాయి. ఈ నేపథ్యంలో పలువురు ఉపాధ్యాయుల నుంచి వేతనాల రికవరీ సందర్భంగా.. ఆయన అనుమతి లేకుండా జూనియర్ అసిస్టెంట్, ఆమె భర్త పలు పత్రాలు సృష్టించి, ఫోర్జరీ చేసిన సంతకాలతో బిల్లులు తయారు చేసి ట్రెజరీలో సమర్పించడం, ఖాతాలను మార్చడం చేశారు. ఈ విషయం ఇటీవల బయటకు పొక్కడంతో హెచ్ఎం రాజభాను చంద్రప్రకాశ్ ఎల్ఎండీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జూనియర్ అసిస్టెంట్ తిరుమల, ఆమె భర్త రాజ్‌కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్ రెడ్డి

చిగురుమామిడి, ఏప్రిల్ 12: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి కోరారు. మండలంలోని రేకొండ గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎంపీగా ఉన్నప్పుడు వినోద్‌కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి అనేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. జాతీయ రహదారులు, రైల్వే పనులకు నిధులు, కరీంనగర్ స్మార్ట్ సిటీ తీసుకువచ్చిన ఘనత వినోద్‌కుమార్‌కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటా వివరించి, కారు గుర్తుకు ఓటు వేసేలా కార్యకర్తలు చూడాలన్నారు. పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బిల్ల వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నల్లాల రాజేందర్ రెడ్డి, మండల నాయకుడు దుడ్డెల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పిట్టల రజిత, మాజీ ఎంపీటీసీ మామిడి రాజేశ్వరి, నాయకులు అల్లెపు సంపత్, పిట్టల అంబయ్య, గడ్డం అనిల్, అభిషేక్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, సంతోష్, సంపత్, చంద్రయ్య, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పోచయ్య, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో తనిఖీలు

హుజూరాబాద్ టౌన్, ఏప్రిల్ 12: హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాల్లోని పలు రేషన్ దుకాణాల్లో జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. జమ్మికుంట పట్టణంలోని రేషన్ దుకాణం నంబర్ 203303లో 10 క్వింటాళ్ల 20 కిలోల బియ్యం అదనంగా ఉన్నట్లు గుర్తించారు. అలాగే, షాప్ నంబర్ 2033204లో ఏడు క్వింటాళ్ల 57 కిలోల బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఇద్దరు డీలర్లపై కేసు నమోదు చేసి, ఆ దుకాణాలను వేరే డీలర్లకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. హుజూరాబాద్ పట్టణంలోని రేషన్ దుకాణం నంబర్ 2049109లో ఐదు క్వింటాళ్ల 50 కిలోల బియ్యం తేడా రాగా డీలర్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మహేందర్ అనే మరో డీలర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినట్లు హుజూరాబాద్, కరీంనగర్ డీటీసీఎస్‌లు వసంతరావు, సురేందర్ తెలిపారు. ఈ తనిఖీల్లో తిమ్మాపూర్, గంగాధర డీటీసీఎస్‌లు వేణుగోపాల్, ఉష, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, కమలేశ్వర్, వినోద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర/తిమ్మాపూర్/, ఏప్రిల్ 12: రేకుర్తి, కొత్తపల్లి, శాతవాహన యూనివర్సిటీ, నగునూరు, బొమ్మకల్, మొగ్దుంపూర్, చెర్లభూత్కూర్ సబ్ స్టేషన్లలో శనివారం మరమ్మతులు చేపడుతున్నట్లు కరీంనగర్ రూరల్ ఏడీఈ కొలుపుల రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే, అంబేద్కర్‌నగర్, వావిలాలపల్లె, బ్యాంకు కాలనీ, ఎస్సారార్ కాలేజీ, సప్తగిరి కాలనీ, భగత్ నగర్, ఉజ్వల పార్కు, వాటర్ వర్క్స్(హౌసింగ్ బోర్డు) సబ్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కరీంనగర్ టౌన్ ఏడీఈ నరేందర్ పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం అల్గునూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని అల్గునూర్, తిమ్మాపూర్, మహాత్మానగర్, ఎల్ఎండీ కాలనీ ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ ఉండదని ఏఈ వెంకటరమణారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 12: బోర్నపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం మరమ్మతులు చేపడుతున్నట్లు టౌన్ ఏఈ ఎం శ్రీనివాస్ తెలిపారు. హుజూరాబాద్ పట్టణంతో పాటు బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి గ్రామాలకు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. అలాగే, హుజూరాబాద్, రాజపల్లి 33/11 కేవీ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని హుజూరాబాద్ రూరల్ ఏఈ రవీందర్ తెలిపారు.

భూవివాదంలో పోలీస్ కస్టడీకి నిందితుడు

తిమ్మాపూర్, ఏప్రిల్12: భూ వివాదం కేసులో ఓ వ్యక్తిని ఎల్ఎండీ పోలీసులు జిల్లా జైలు నుంచి కస్టడీకి తీసుకున్నారు. ఎల్ఎండీ ఎస్ఐ చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌లోని వావిలాలపల్లికి చెందిన కంది జ్యోతికి తిమ్మాపూర్‌లో భూమి ఉంది. జిల్లా కేంద్రంలోని పాత బజార్‌కు చెందిన మంద నగేష్ తప్పుడు పత్రాలు సృష్టించి జ్యోతిని ఇబ్బందులకు గురిచేయగా ఆమె గత మార్చిలో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు మరో కేసులో జిల్లా జైలులో ఉండగా.. కోర్టు అనుమతితో శుక్రవారం కస్టడీకి తీసుకుని విచారించారు. అనంతరం తిరిగి జైలుకు తరలించారు.

ముగిసిన జేఈఈ మెయిన్స్

తిమ్మాపూర్, ఏప్రిల్ 12: జేఈఈ మెయిన్స్ పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఈనెల 4న ప్రారంభమైన పరీక్షలు మండలంలోని వాగేశ్వరీ ఇంజినీరింగ్ కళాశాలలోని అయాన్ డిజిటల్ జోన్ సెంటర్‌లో రెండు విడుతలుగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఒకే షిఫ్టులో పరీక్షలు నిర్వహించగా, 311 మందికి గానూ 187 మంది విద్యార్థులు హాజరయ్యారు.

మృతదేహానికి రీ పోస్టుమార్టం

మానకొండూర్ రూరల్, ఏప్రిల్ 12: మానకొండూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బత్తుర్తి సంపత్ (30) గురువారం ఉదయం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయంత్రం కల్లా భార్య, తల్లిదండ్రులు, బంధువుల కలిసి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ విషయం పోలీసులకు తెలియడంతో శుక్రవారం సంపత్ భార్య శారదతో పాటు తల్లి దండ్రులు బత్తుర్తి వజ్రవ్వ-రాజేశం, బంధువులను స్టేషన్‌కు పిలిపించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకున్నారు. వారు అందించిన వివరాలతో పోలీసులు, రెవెన్యూ అధికారులు కలిసి లింగాపూర్‌కు చేరుకొని, పూడ్చిన మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించారు. సంపత్ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు మానకొండూర్ సీఐ రాజ్ కుమార్ తెలిపారు.

స్టిక్కర్ ఆవిష్కరణ

గంగాధర, ఏప్రిల్ 12: కరీంనగర్‌లోని 'వీ' కన్వెన్షన్‌లో ఈ నెల 14న నిర్వహించే మున్నూరుకాపు యూత్ ఫోర్స్ గర్జన సభను విజయవంతం చేయాలని మున్నూరుకాపు సంఘం చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ మడ్లపెల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని మధురానగర్ చౌరస్తాలో గర్జన సభకు సంబంధించిన స్టిక్కర్‌ను శుక్రవారం ఆయన సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈనెల 14న నగరంలోని బొమ్మ వెంకన్న విగ్రహం నుంచి వీ కన్వెన్షన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు వేముల భాస్కర్, వేముల అంజి , మడ్లపెల్లి గంగాధర్, వాసాల గంగాధర్, మడ్లపెల్లి జలపతి, దాతు అంజి, తూము నారాయణ, పెరుక శంకర్, వేముల రవి, దొడ్డ ఎల్లారెడ్డి, గంట కిషన్, సామంతుల శ్రీనివాస్, జంగిలి మహేందర్, రుద్రాక్ష రాజేశం, తూం తిరుపతి, జారతి రాజయ్య, పెంచాల చందు, కముటం శ్రీనివాస్, ఆకుల మనోహర్, వొడ్నాల వంశీకృష్ణ, కరుణాకర్, తూము రాజు, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

శంకరపట్నం, ఏప్రిల్ 12: ప్రతి ఒక్కరూ శ్రీరాముడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణానందగిరి స్వామి ఉపదేశించారు. 'శ్రీ రామ' తారక నామ మహా మంత్ర జప కోటి యజ్ఞంలో భాగంగా కేశవపట్నం బ్రహ్మ విద్యాశ్రమంలో శుక్రవారం రెండో రోజు ప్రత్యేక పూజలు, గీతాపారాయణం, భజనలు నిర్వహించారు. పరిపూర్ణానందగిరి స్వామి ఆధ్వర్యంలో యాజ్ఞికులు పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపూర్ణానందగిరి స్వామి ఉపదేశించారు. భక్తి మనిషికి ధర్మబద్ధంగా ఎలా జీవించాలో నేర్పించాలన్నారు. పలువురు భక్తులు యజ్ఞకర్త తనుకు ఓంకారంను సన్మానించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో వ్యాసాశ్రమం మేనేజర్ అసంగానందగిరి స్వామి, బ్రహ్మానందగిరి స్వామి, చిన్మయానంద స్వామి, అద్వైతానందగిరి మాతాజీ, అర్చకులు వెంకటాచార్యులు, నాగరాజాచార్యులు, తత్వవేత్తలు బుర్ర ఆగయ్య, కర్మకొండ రాజయ్య, హనుమాన్ ఆలయ అధ్యక్షుడు తనుకు ప్రభాకర్, తనుకు తిరుపతయ్య, తనుకు సత్యనారాయణ, తనుకు కుమారస్వామి, పాలడుగుల బాబన్న, గుర్రం రామస్వామి, వంగ సత్యనారాయణ, పాలడుగుల సోమేశ్వర్, జనువాల రాజమల్లు, మోత్కూరి సమ్మయ్య, బండారి తిరుపతి, అల్లెంకి తిరుపతయ్య, మనోహర్, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 12: హైదరాబాద్‌కు చెందిన సిల్వర్ జోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ సోషల్ సైన్స్ ఒలింపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆయన విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా''
తేదీ: **23 ఏప్రిల్ 2024**న **మ. 12.30 గం. నుండి మ. 3.30 గం.** మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	జగిత్యాల	xxxxxxxxxxx3910	పల్లె ప్రేమ్ కుమార్	39803	28-ఫిబ్రవరి-24	9.6	9.5
2	రామగుండం	xxxxxxxxxxx8107	వేదాంతం ప్రమోద్ కుమార్	64302.15	02-ఏప్రిల్-24	17.93	17.08
3	రామగుండం	xxxxxxxxxxx4890	బానోత్ లక్ష్మి	249956	15-మార్చి-24	67.28	65.92
4	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxx8967	శివరాత్రి మధు	42931	16-జనవరి-24	9.5	9.01
5	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxx0201	చింపిరి భాగ్య లక్ష్మి	131910	28-ఫిబ్రవరి-24	35.23	30.65
6	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxx0786	నక్క నాగరాజు	42500	15-మార్చి-24	13.51	11.76

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ. 12.30 గం. నుండి మ.3.30 గం.** మధ్య (సమయం) నిర్వహించబడును.
సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.
అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్